# ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

**మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**


మంథని, అక్టోబర్ 29: ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ హామీ ఇచ్చారు. మండలంలోని ఆర్ఎంపీ, పీఎంలతో రోషిణీ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడారు. ఆర్ఎంపీ, పీఎంపీలు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్నారని తెలిపారు. వారి సేవా స్ఫూర్తికి సహకారం అందిస్తానన్నారు. మంథని కేంద్రంగా ఆర్ఎంపీ, పీఎంపీలకు సౌకర్యవంతంగా ఓ భవనం నిర్మిస్తామని, సమావేశాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఉండేలా చూస్తానన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ కార్యక్రమాలకు సహకారమందిస్తానని చెప్పారు. ఈ సమాజానికి ఏమీ చేయనోళ్లు ఎవరైనా ఉన్నారంటే అది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలు తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక సేవలు అందించామన్నారు. ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు తన తల్లి పేరిట ఏర్పాటు చేసిన పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఓటు ద్వారా ఆశీర్వదిస్తే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని హామి ఇచ్చారు. ఆనంతరం పుట్ట మధూకర్‌ను మండల ఆర్ఎంపీ, పీఎంపీలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీపీసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తగరం శంకర్‌లాల్, మండలంలోని ఆర్ఎంపీలు, పీఎంపీలు పాల్గొన్నారు.

# పుట్ట మధును గెలిపించాలని ప్రచారం

కమాన్‌పూర్, అక్టోబర్ 29: రొంపికుంట, గుండారం. నాగారం గ్రామాల్లో ఆదివారం గడప గడపకూ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫేస్టోను ప్రజలకు వివరించారు. మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, ఆర్బిఎస్ మండల అధ్యక్షుడు గడప కృష్ణమూర్తి, మార్కెట్ కమీటి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీరాజ్యం, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్లు బద్రపు మల్లేశ్, సుతారి రాజేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, రొంపికుంట గ్రామశాఖ అధ్యక్షుడు కొయ్యడ రవి, మాజీ సర్పంచ్ పులిపాక రాజలింగు, యూత్ మండల ఉపాధ్యక్షుడు కొమ్మగోని భాస్కర్, గ్రామ ప్రధాన కార్యదర్శి కొండి అనిల్, యూత్ అధ్యక్షులు రాంపెల్లి రవి, వార్డు సభ్యులు తాళ్ల రాజేశ్, నాయకులు చొప్పరి తిరుపతి, కనుకయ్య, సత్యం, మొండయ్య, తిరుపతి, కొమురయ్య, సంపత్, చంద్రయ్య, అయిలయ్య, గట్టయ్య, శ్రీను, శేఖర్, మనోహర్, గుండారం లో గ్రామశాఖ అధ్యక్షుడు దండె కిషన్, ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, ఆదివరాహస్వామి దేవస్థానం డైరెక్టర్ దండె కనకరత్నం, నాయకులు రవి, గట్టయ్య, శంకర్ గౌడ్, తిరుపతి, రమేశ్, ప్రదీప్, సతీశ్, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, పెండ్లి నారాయణ ఉన్నారు.



ముత్తారం: ప్రచారం చేస్తున్న నాయకులు



కమాన్‌పూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముత్తారం అక్టోబర్ 29 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని అడవిశ్రీ రాంపూర్ లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుంగాని సమ్మయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ పోతుపెద్ది రమణారెడ్డి, ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మతి రమేష్, మాజీ సర్పంచ్ దుబాసి దెవేంద్ర శ్రీనివాస్, కమాన్‌పూర్ ఎఎంసి వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గట్టు రమేష్, నాయకులు మేరుగు రమేష్, తాండ్ర మధుకర్, బోగం శ్రీనివాస్, కలవేన సంతోష్, చంద్రయ్య, పెయ్యాల రవి అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంథని పట్టణంలోని బొక్కలవాగుపై ఎల్ ఈడీ వెలుగులు

# అభివృద్ధికి కేరాఫ్ మంథని

- **చెక్ డ్యామ్ నిర్మాణంతో బ్యూటిఫికేషన్ టౌన్‌గా మంత్రపురి**
- **కోట్లాది నిధులతో చెరువుకట్టల సుందరీకరణ**

మంథని, అక్టోబర్ 29: వేదాలకు నిలయమైన మంత్రపురి అలియాస్ మంథని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధిలో దూసుకుపోతున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యే కృషితో పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణమయ్యాయి. నేడు మంథనిలో ఎక్కడ చూసినా సీసీ రోడ్లు.. డ్రైనేజీలు.. ఎల్ఈడీ వెలుగుతో కొంగొత్త అందాలతో దర్శనమిస్తున్నది.

**చెక్ డ్యామ్ నిర్మాణంతో మరింత అందం..**

ఎటు చూసినా తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలతో, చికెన్, మటన్ వ్యర్థ పదార్థాలతో పాటు పట్టణంలోని పలు వార్డుల్లోని మురుగు నీరు బొక్కలవాగులో కలిసి కంపు కాసారంగా దర్శనమిచ్చేది. ఇప్పుడు ఆహ్లాదకర వాతావరణంతో ఆకట్టుకుంటున్నది.బొక్కలవాగుపై చెక్ డ్యామ్ నిర్మాణం తరువాత మత్తడి దూకుతున్న నీటిని చూస్తూ ఇటు ప్రయాణికులు, అటు పట్టణ ప్రజలు పరవశించిపోతున్నారు. నిత్యం వేలాది వాహనాల్లో మంథనికి వచ్చిపోయే ప్రయాణికులకు నిండుకుండలా ఉండే చెక్ డ్యామ్ కనువిందు చేస్తున్నది.

**చెరువు కట్టల సుందరీకరణ..**

మంథని పట్టణంలోని రావుల చెరువు, తమ్మ చెరువు కట్టలతో పాటు బొక్కలవాగుకట్టపై కోట్లాది రూపాయలతో సుంధరీకరణ పనులు పూర్తి చేశారు. కట్టపై ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు వాకింగ్‌ట్రాక్, ఓపెన్ జిమ్, మహిళలు బతుకమ్మ ఆడుకునే, నిమజ్జనానికి ప్రత్యేక స్థలం, వివిధ రకాల పూల మొక్కలను ఏర్పాటు చేయిస్తూ సుందరీకరణ పనులు చేపట్టారు. బొక్కలవాగు కట్టపై రూ. 1.99 కోట్లు, రావుల చెరువుకట్టపై రూ. 30లక్షలు, తమ్మి చెరువు కట్టపై రూ. 30లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. పట్టణంలోని పాత పెట్రోల్ పంపు చౌరస్తా నుంచి డిపో వరకు ఇరువైపులా డబుల్ బీట్ రోడ్డు నిర్మాణంతో సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయించారు. రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్లలో వివిధ రకాల మొక్కలను ఏర్పాటు చేసి పట్టణాన్ని ప్రత్యేకంగా సుందరీకరించారు.



మంథని పట్టణంలో మత్తడి దూకుతూ కనువిందు చేస్తున్న బొక్కలవాగు

## నియామకం

కమాన్‌పూర్ అక్టోబర్ 29: మండలంలోని నాగారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ బీసి సెల్ అధ్యక్షుడుగా శాలపల్లె కు చెందిన నల్లగొండ నాగరాజును నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నడిగొట్టు సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, బీఆర్ఎస్ బలోపేతానిక శాయశక్తులా కృషిచేస్తానని నాగరాజు పేర్కొన్నారు. తనను నియమించినందుకు కిషన్‌రెడ్డి, సంపత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సేవలో పరితపించే నాయకుడు పుట్ట మధు

మంథని, అక్టోబర్ 29: నిత్యం ప్రజా సేవలో పరితపించే నాయకుడు మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అని బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార కమిటీ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో దాదాపు 250కి పైగా పేదింటి ఆడబిడ్డలకు వివాహాలు, ఎంతో విద్యార్థులకు ఉచితంగా భోజనం, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ, అంబలి కేంద్రాలు, వైద్య సేవలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన గొప్ప నాయకుడు పుట్ట మధు అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు రాహుల్ గాంధీ వస్తే మద్యం, డబ్బులు జనాలకు పంచడం మాత్రమే తెలుసని ఆరోపించారు. తాను కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరితే కొంత మంది కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పుట్ట మధూకర్‌పై విమర్శలు చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ నాయకుల బాగోతాలన్నీ తన వద్ద ఉన్నాయన్నారు. పుట్ట మధూకర్, తనపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించడంపై పుట్ట మధూకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం అహర్నిషలు కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో పుట్ట మధూకర్ గెలుపు నల్లేరు మీద నడకలాంటిదని జోష్యం చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, జంజర్ల శేఖర్, సాగర్, ప్రభాకర్, పీక మల్లయ్య, బండారు తిరుపతి, కాసిపేటస్వామి, ఆసీఫ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు